News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :356 | ఖమ్మం | గురువారం ఫిబ్రవరి 5, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## భారత్ మారలేదు.. అమెరికాకు రష్యా షాక్

రష్యా : రష్యా నుంచి భారత్ ముడి చమురు దిగుమతులను నిలిపివేస్తోందన్న అమెరికా వాదనలను రష్యా ప్రభుత్వం కొట్టిపడేసింది. భారత్ తన చమురు కొనుగోలు విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదని.. ఇరుదేశాల మధ్య ఇంధన వాణిజ్యం మునుపటిలాగే కొనసాగుతుందని రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. వైట్ హౌస్ ప్రకటనతో మొదలైన వివాదం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చల తర్వాత రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపివేసి. అమెరికా నుంచి దిగుమతులు పెంచుకోవడానికి భారత్ అంగీకరించిందని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ ఇటీవల ప్రకటించారు. రష్యా పై

- మిగతా2లో



### దేశ సినీ పరిశ్రమకు హైదరాబాద్‌ను

## కేంద్రంగా మారుస్తాం

- దేశ సినీ పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా మార్చడమే లక్ష్యమన్న భట్టి
- సమాజం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు గద్దర్ అని వ్యాఖ్యలు
- ప్రజా ప్రభుత్వం సినీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అవార్డులు పునరుద్ధరించిందని వెల్లడి
- కమర్షియల్ అంశాలతో పాటు సామాజిక సందేశం ఉన్న చిత్రాలకు ప్రాధాన్యం అని స్పష్టం
- ఉగాది రోజున ఘనంగా గద్దర్ సినిమా అవార్డుల ప్రదానోత్సవం అని ప్రకటన

దేశవ్యాప్తంగా ఉన్న సినీ పరిశ్రమకు హైదరాబాద్‌ను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. బుధవారం నాడు సచివాలయంలో గద్దర్ సినిమా అవార్డుల జ్యూరీ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

- మిగతా2లో



### కేటీఆర్.. నా జోలికొస్తే

# బజారుకీడుస్తా!

### కేటీఆర్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చిన బండి సంజయ్

- సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారన్న బండి సంజయ్
- తనపై వేల కేసులు పెట్టించారని మండిపాటు
- తనకు భయపడి సిరిసిల్లలోనే మకాం వేశారని ఎద్దేవా

మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను, నాడు మంత్రిగా ఉన్నప్పుడు కేటీఆర్ పక్కదోవ పట్టించారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నిధులను పక్కదారి పట్టించి వరదల్లో సిరిసిల్ల మునిగేలా చేశారని విమర్శించారు. సిరిసిల్లను కేటీఆర్ నాశనం చేశారని అన్నారు. వరదలు వస్తే సిరిసిల్లలో పలు కాలనీలు నీట మునుగుతాయని... కలెక్టరేట్ కూడా మునిగి, జిల్లా కలెక్టర్ ట్రాక్టర్ లో రావాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్పారు.

పదేళ్ల పాటు అధికారంలో ఉన్న కేటీఆర్ తనపై వేల కేసులు పెట్టించారని బండి సంజయ్ మండిపడ్డారు. ఇప్పుడు కోర్టుల నుంచి నోటీసులు పంపిస్తున్నారని దుయ్యబట్టారు.

## మంత్రి లోకేశ్‌తో వివిధ పార్టీల యువ ఎంపీల భేటీ

దిల్లీ పర్యటనలో ఉన్న తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌తో వివిధ పార్టీలకు చెందిన యువ ఎంపీలు బుధవారం ఇక్కడ భేటీ అయ్యారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు

- మిగతా2లో





### ప్రజాస్వామ్యాన్ని

## రక్షించండి

### 'సర్'ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో స్వయంగా వాదించిన మమత

దిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై జోక్యం చేసుకుని ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని సుప్రీంకోర్టుకు ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రాన్ని లక్ష్యంగా చేసుకున్నారని, అర్హులైన ప్రజలను ఓటర్ల జాబితాల్లో చేర్చడం లేదని ఆరోపించారు.

- మిగతా2లో

### రేవంత్‌వి ఓటు బ్యాంకు

# రాజకీయాలు



- సనాతన ధర్మంపై దాడులు పెరుగుతున్నా చోద్యం చూస్తున్న ప్రభుత్వం
- పురపాలిక ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల గెలుపు తెలంగాణ భవిష్యత్తుకే
- ప్రధాని మోదీకి రాష్ట్రంపై ఎంతో మమకారం..
- మహబూబ్‌నగర్ సభలో భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా

- మిగతా2లో



### జపాన్‌లో భారీ హిమపాతం..

# 35 మంది మృతి

టోక్యో: ఉత్తర జపాన్‌లోని దాదాపు 15 ప్రాంతాలను రెండు వారాలుగా భారీ హిమపాతం ముంచెత్తుతోంది. మంచు ధాటికి దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 35 మంది మరణించగా, 300 మందికి పైగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. తమ ఇంటిపై పేరుకుపోయిన మంచును తొలగించే క్రమంలో కిందికి జారిపడటం, హఠాత్తుగా గుండెపోటుకు గురవడం లాంటి కారణాలతో పలువురు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు గాయపడ్డారని పేర్కొన్నారు. సుమారు 2 మీటర్ల మేర మంచు పేరుకుపోవడంతో దేశవ్యాప్తంగా రైళ్లు,

- మిగతా2లో



### అందుకే పవన్‌ను మేం దిష్టి

## కల్యాణ్ అంటాం

జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. పవన్ ఆంధ్రాలో రాజకీయం చేసుకోవాలని.. తెలంగాణలో కాదని అన్నారు. ఆయనను తెలంగాణ ప్రజలు ఆదరించరని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి,

- మిగతా2లో



## కేసీఆర్.. నువ్వెలా జాతిపిత అవుతావు?



- పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపాటు
- మొగుడు పెళ్లాం మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆగ్రహం
- బీఆర్ఎస్ నాయకులు దోపిడీదారులు అంటూ విమర్శలు

- మిగతా2లో



## మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు

- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద అమెరికన్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలు ఉన్నాయి
- బలూచ్ తిరుగుబాటుదారుల వద్ద ఉన్న ఆయుధాలు తమ సైన్యంలో కూడా లేవన్న ఆసిఫ్
- ఈ ఆయుధాలు వారికి ఎక్కడి నుంచి వస్తున్నాయన్న పాక్ రక్షణ మంత్రి
- వీరిపై పాక్ సైన్యం పూర్తి స్థాయిలో దాడి చేస్తుందని వెల్లడి

- మిగతా2లో

# రేవంత్‌వి ఓటు బ్యాంకు రాజకీయాలు

మహబూబ్‌నగర్ సాంస్కృతికం: పురపాలిక ఎన్నికల్లో భాజపా అభ్యర్థుల గెలుపు అధికారం కోసం కాదని, తెలంగాణ భవిష్యత్తు కోసమేనని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా అన్నారు. తెలంగాణలో దుష్టపాలన కొనసాగుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. 'కాంగ్రెస్ అంటే ముస్లింలు..ముస్లింలు అంటే కాంగ్రెస్' అంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు అందుకు నిదర్శనమన్నారు. మైనార్టీల ఓట్ల కోసం రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు నిధులు తగ్గిస్తున్నారని ఆక్షేపించారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో నిర్వహించిన 'విజయ సంకల్ప సమ్మేళనం'లో ఆయన కీలకోపన్యాసం చేశారు. 'తెలంగాణ గడ్డకు రావడం గర్వంగా ఉంది. శక్తిపీఠమైన జోగులాంబ అమ్మవారికి, తుంగభద్ర తీరాన వెలసిన నవబ్రహ్మ ఆలయాలు, మైసిగండి కాళికాదేవి, ఉమామహేశ్వరాలయాల్లో వెలసిన దేవతలకు ప్రణామాలు. తెలంగాణ ముక్తి కోసం ప్రాణాలర్పించిన అమర వీరులకు నివాళులు. రాష్ట్రం నుంచి పద్మ పురస్కారాలు అందుకున్న చంద్రమౌళి, కృష్ణమూర్తి, బాలసుబ్రహ్మణ్యం, వెంకట్రావు, విజయానంద్‌రెడ్డిలకు అభినందనలు' అంటూ ప్రసంగం ప్రారంభించారు. సర్దార్ వల్లబ్‌భాయ్ పటేల్ చొరవతో నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిందని తెలిపారు. పారదర్శకంగా వక్ఫ్ చట్టాలు సవరించేందుకు ప్రధాని మోదీ నడుం బిగించారని, తెలంగాణలో మాత్రం రూ.లక్షల కోట్ల విలువైన 77 వేల ఎకరాలు వక్ఫ్‌కే అప్పగించారని నితిన్ నబీన్ ఆరోపించారు. సనాతన ధర్మాన్ని అగౌరవపరుస్తూ.. చంగిచర్లలో ముత్యాలమ్మ దేవాలయాన్ని అపవిత్రం చేశారని, హిందూ దేవతలను కించపరుస్తూ, దేవాలయాలపై దాడులు చేస్తున్నా ఈ ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. హిందూ పండగలపై ఆంక్షలు విధిస్తే ఊపేక్షించేదిలేదని హెచ్చరించారు. 'మహిళా సాధికారతకు మోదీ ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తుండగా..రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తోంది. మహిళలకు రూ.2,500, రైతు భరోసా కింద రూ.15 వేలు, అంబేద్కర్ అభయహస్తం వంటి హామీలు ఏమయ్యాయి' అంటూ నిలదీశారు.

**ఆర్ఆర్ టాక్సు చెల్లిస్తేనే బిల్లులు..**

గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మాదిరిగానే..ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా కమీషన్లు, భూ మాఫియా నడుపుతోందని నితిన్ నబీన్ విమర్శించారు. పనులు జరగాలన్నా, బిల్లులు రావాలన్నా ఆర్ఆర్(రాహుల్, రేవంత్) టాక్సు చెల్లించాల్సిన పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. 'ఈ ప్రాంత ప్రజలపై మోదీకి మమకారం ఉంది. అందుకే బడ్జెట్‌లో రూ.వేల కోట్ల నిధులతో హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-పుణె మధ్య హైస్పీడ్ రైళ్లను కేటాయించారు. హైదరాబాద్-నాగ్‌పూర్, హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్లు, పసుపు బోర్డు ఏర్పాటుచేసిన ఘనత ప్రధానిదే' అని తెలిపారు. తెలంగాణలో భాజపాకు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 30 శాతం, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు వచ్చాయని, ఈసారి ప్రతి బూత్ నుంచి 50 శాతం ఓట్ల సాధన లక్ష్యంతో పనిచేయాలని నితిన్ నబీన్ పార్టీ శ్రేణులకు సూచించారు. మహారాష్ట్ర, కేరళ, పంజాబ్ స్థానిక ఎన్నికల్లో ప్రజలు భాజపాకే పట్టం కట్టారని, తెలంగాణ ప్రజలూ మోదీ నాయకత్వానికే మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో భాజపా జెండా రెపరెపలాడాలని ఆకాంక్షించారు.

# కేసీఆర్.. నువ్వేలా జాతిపిత అవుతావు?

"భార్యాభర్తలు మాట్లాడుకుంటే దొంగచాటుగా విన్న సన్నాసివి, నువ్వేలా జాతిపిత అవుతావు?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం
జరిగిన 'ప్రజా పాలన ప్రగతిబాట' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. కొంతమంది 'జాతిపిత'ను విచారిస్తారా అని అడుగుతున్నారని, అసలు "ఎవరికిరా నువ్వు జాతిపిత? నీ జాతికి నువ్వు పిత కావొచ్చు.. మాకు కాదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ మొత్తం కనుమరుగైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అవుతుంది. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతాడు. లులి, సన్నాసి, దొంగ అయిన నువ్వేలా జాతిపిత అవుతావు?" అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడుతూ.. "అన్నం తినేవాళ్లు ఎవరైనా భార్యాభర్తలు మాట్లాడుకుంటే వింటారా? సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముఖాలకు ముసుగులు తొడిగి పోలీసులు విచారణకు తీసుకురావాల్సింది" అని వ్యాఖ్యానించారు. తాము జాతిపిత అయితే కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్, కేటీఆర్ జన్వాడ ఫామ్‌హౌస్, హరీశ్‌రావు మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లతో పాటు వేల కోట్ల ఆస్తులను తెలంగాణ ప్రజలకు రాసిస్తారా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కనీసం చిన్న పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

**స్థానిక నేతపై విమర్శలు, అభివృద్ధి పనులకు శ్రీకారం**

సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో రూ.200 కోట్లతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావును 'నమ్మకద్రోహి', 'నక్క జిత్తుల వ్యక్తి' అని అభివర్ణించారు. "జానారెడ్డి చెప్పులు, నీళ్లసీసాలు మోసిన భాస్కర్‌రావు, ఎమ్మెల్యేగా గెలిచాక ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పాదాల దగ్గర పెట్టాడు. అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటేస్తారా? గంగిరెద్దుల్లా ఓట్లు అడగడానికి వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయి**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. మేము లక్షలాది కార్డులిచ్చి సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా, రూ.500 బోనస్‌తో పాటు రుణమాఫీ చేశాం. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం" అని ప్రభుత్వ విజయాలను వివరించారు. ఓటు వేసే ముందు ఈ పథకాలన్నింటినీ గుర్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ శాఖ తన వద్దే ఉందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాలను అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

# భారత్ మారలేదు.. అమెరికాకు రష్యా షాక్

-మొదటిపేజీ తరువాయి

భారత్ ఆధారపడటాన్ని తగ్గించడమే ఈ ఒప్పందం ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. అమెరికా వాదనలను ఖండించిన రష్యా. అమెరికా ప్రకటన పై రష్యా విదేశాంగ శాఖ ఘాటుగా స్పందించింది. భారత్ తన నిర్ణయాన్ని మార్చుకుందని భావించడానికి మాకు ఎలాంటి కారణం కనిపించడం లేదు. రష్యా-భారత్ ఇంధన వాణిజ్యం ఇరు దేశాలకు ప్రయోజనకరంగా ఉండటమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల స్థిరత్వానికి తోడ్పడుతోంది అని రష్యా పేర్కొంది. రష్యా అధ్యక్షుడి అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ కూడా మాట్లాడుతూ భారత్ నుంచి తమకు ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని స్పష్టం చేశారు. భారత రిఫైనరీల స్పందన రష్యా నుంచి చమురు కొనుగోళు ఆపాలని ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని భారత చమురు రిఫైనరీ వర్గాలు వెల్లడించాయి. గత డిసెంబర్, జనవరి నెలల్లో రష్యా నుంచి దిగుమతులు స్వల్పంగా తగ్గినప్పటికీ, అది కేవలం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించే ప్రక్రియలో భాగమే తప్ప, ఒప్పందాలను రద్దు చేసుకోవడం కాదని స్పష్టం చేశాయి. నిశ్శబ్దంగా ఉన్న భారత్, అమెరికా చేస్తున్న ప్రకటనల పై భారత ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. రష్యాతో ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కాపాడుకుంటూనే అమెరికా వాదనల పై భారత్ ఎలాంటి వైఖరి తీసుకుంటుందనేది ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతానికి మాత్రం రష్యా చమురు దిగుమతుల్లో భారీ మార్పులేవీ లేవని విశ్లేషకులు భావిస్తున్నారు.

## దేశ సినీ పరిశ్రమకు హైదరాబాద్‌ను
# కేంద్రంగా మారుస్తాం

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తెలుగు సినీ పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. ముంబై, చెన్నై, కోల్‌కతా వంటి నగరాల్లో సినీ పరిశ్రమ విస్తరణకు అవకాశాలు పరిమితంగా ఉన్నాయని, కానీ అన్ని భాషల పరిశ్రమలు హైదరాబాద్‌లో అభివృద్ధి చెందడానికి అనేక సానుకూల అంశాలు ఉన్నాయని భట్టి విశ్లేషించారు. సకల భాషల చిత్ర పరిశ్రమలు

హైదరాబాద్‌కు తరలివస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లకు, రచయితలకు, దర్శకులకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ సినీ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారనుందని, ఇందుకు సంబంధించిన బ్లూప్రింట్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోందని వెల్లడించారు. గత ప్రభుత్వం దశాబ్దాలుగా సినిమా అవార్డులను నిర్లక్ష్యం చేసిందని, కానీ తమ ప్రభుత్వం సినీ రంగానికి తిరిగి పురస్కారాలు అందించి ప్రోత్సహిస్తోందని భట్టి వివరించారు. సమాజం కోసం, కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ కళలు, సంస్కృతి, విప్లవ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వ్యక్తి గద్దర్ అని, అందుకే ఆయన పేరు మీద గత ఏడాది నుంచి అవార్డులు అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డుల ఎంపిక ఉంటుందని భట్టి హామీ ఇచ్చారు. గద్దర్ అవార్డుకు ఎంపికయ్యే సినిమాల్లో వాణిజ్య అంశాలతో పాటు బలమైన సామాజిక సందేశం ఉండేలా చూడాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఈ నెల 6 నుంచి అవార్డుల స్క్రీనింగ్ ప్రారంభమవుతుందని, ఫిబ్రవరి 19న ఉగాది పర్వదినం నాడు అవార్డుల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

ఈ సమావేశంలో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఐ అండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంక, ఎఫ్‌డీసీ ఈడీ కిశోర్ బాబుతో పాటు సినీ ప్రముఖులు తనికెళ్ల భరణి, కేఎస్ రామారావు, రోజా రమణి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాకంటే వారి వద్దే
# శక్తిమంతమైన ఆయుధాలు

పాకిస్థాన్ ప్రభుత్వానికి కొన్నేళ్లుగా బలోచ్ రెబెల్స్ పంటికింద రాయిలా మారారు. వారివద్ద అమెరికా ఆయుధాలు ఉన్నాయని పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ (ఖుఎఅఖుఅ ణవటవఅఎవ వీఅఅఅరవతీ ఖష్టుఝుఝుయిఝు ాాంఅట) వ్యాఖ్యలు చేశారు. వాటిలో నైట్ విజన్ డివైజ్‌లు, రైఫిళ్ల వంటి అధునాతన ఆయుధాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటివి తమ సైన్యం వద్ద కూడా లేవన్నారు. ఈ మేరకు ఆయన నేషనల్ అసెంబ్లీలో మాట్లాడారు.

పాక్ ప్రావిన్స్ బలోచిస్థాన్ వైశాల్యం, రెబెల్స్ వద్ద ఉన్న అధునాతన ఆయుధాల కారణంగా వారితో పోరాడేందుకు పాక్ సైన్యం ఇబ్బందిపడుతోందని మంత్రి అంగీకరించారు. "వారివద్ద 20 లక్షల రూపాయల (పాక్ కరెన్సీలో) విలువైన రైఫిల్ ఉంది. అది మనవద్ద లేదు. 4000 డాలర్ల నుంచి 5000 డాలర్ల విలువైన థర్మల్ వెపన్ సైట్స్ ఉన్నాయి. ఇలాంటి ఆయుధాలన్నీ వారికి ఎక్కడినుంచి వస్తున్నాయి..? వీటిల్లో కొన్ని అమెరికా ఆయుధాలు కూడా ఉన్నాయి. ఈ ఉగ్రవాదుల నాయకులు అఫ్గానిస్థాన్‌లో ఉన్నారు. అక్కడి నుంచే వారికి మద్దతు లభిస్తోంది. ప్రభుత్వవ్యతిరేక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నవారితో చర్చలు జరపలేం. దాడులు ఆపకపోతే.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అని బలోచ్ రెబెల్స్‌ను మంత్రి హెచ్చరించారు. ఇరాన్, అఫ్గానిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బలోచిస్థాన్ కేంద్రంగా వేర్పాటువాద సంస్థ బలోచ్ లిబరేషన్ ఆర్మీ (దీూూా) కార్యకలాపాలు నిర్వహిస్తోంది. దీనిని అమెరికా ఉగ్రసంస్థగా గుర్తించింది. ఈ సంస్థ సైన్యానికి చెందిన మౌలికసదుపాయాలు, పోలీసులు, స్థానిక అధికారులపై కొన్నేళ్లుగా దాడులు చేస్తోంది. ఇటీవల బలోచిస్థాన్ ప్రావిన్సులోని వేర్వేరు ప్రాంతాల్లో రెబెల్స్ దాడులు చేశారు. దాంతో పాకిస్థాన్ కౌంటర్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఘటనల్లో 200 మంది వరకు రెబెల్స్‌తో పాటు పౌరులు, భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

# మంత్రి లోకేశ్‌తో వివిధ పార్టీల యువ ఎంపీల భేటీ

శ్రీకృష్ణదేవరాయలు నివాసంలో జరిగిన ఈ విషయాన్ని భాజపా యువ నాయకుడు, బెంగళూరు దక్షిణ ఎంపీ తేజస్వీ సూర్య సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పంచుకున్నారు. "మధ్యాహ్న భోజన సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఎంపీలం అంతా కలిసి ఆంధ్రప్రదేశ్ చురుకైన నాయకుడు, కార్యదక్షుడు నారా లోకేశ్‌తో కలవడం చాలా స్ఫూర్తినిచ్చింది. మా రాష్ట్రాలకు ఇంకా ఏం చేయగలమన్న అంశంపై మేం ఆలోచనలను పంచుకున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో
అమలు చేస్తున్న పరిపాలనా విధానాల గురించి లోకేశ్ నుంచి తెలుసుకున్నాం. పరస్పరం తరుచుగా కలుసుకొని ఒకరి నుంచి మరొకరు మరిన్ని విషయాలు తెలుసుకోవాలని సంకల్పించాం. భారత దేశాన్ని మరింత ముందుకు నడిపించడానికి యువ రాజకీయ నాయకత్వం చేయాల్సింది చాలా ఉంది. ఒక పటిష్ఠమైన, సంపన్నమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిస్తున్నందుకు లోకేశ్ అన్నకు శుభాకాంక్షలు. సంకల్పించిన పనులను వేగంగా పూర్తిచేయాలనే ఆయన తపనను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను' అని తేజస్వీ సూర్య పేర్కొన్నారు.

**కూటమి ఎంపీలతో..**

ఉదయం లోకేశ్ కేంద్రమంత్రి పెమ్మసాని నివాసంలో రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. కేంద్రం నుంచి ప్రస్తుతం రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందుతున్నందున బడ్జెట్‌లో చెప్పిన అన్ని అంశాలనూ సాధించడానికి ఎంపీలు వ్యక్తిగతంగా చొరవ తీసుకొని పనిచేయాలని కోరారు. ఇందులో తెదేపా ఎంపీలతోపాటు జనసేన ఎంపీ బాలశౌరి, భాజపా ఎంపీ పాకా సత్యనారాయణ, మాజీ ఎంపీ గల్లా జయదేవ్ కూడా పాల్గొన్నారు.

## జపాన్‌లో భారీ హిమపాతం.. 35 మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

రవాణా వ్యవస్థతో పాటు ఇతర ప్రజాసేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. 1,700కు పైగా ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయినట్లు చెప్పారు. ఇంత అధికంగా మంచు కురవడం గత 40 ఏళ్లలో ఇదే మొదటిసారని.. రానున్న రోజుల్లో హిమపాతం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని తెలిపారు.

# నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా

- మొదటి పేజి తరువాయి

నా జోలికి వస్తే నీ బతుకును రోడ్డుకీడుస్తా అని హెచ్చరించారు. నీ అరాచకాలు, నీ నీచ పనులు బయటపెడతానని అన్నారు. తనకు భయపడి సిరిసిల్లలోనే కేటీఆర్ మకాం వేశారని ఎద్దేవా చేశారు. ఓటుకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారని ఆరోపించారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో బలవంతంగా ఏడు గ్రామాలను కలిపి... అక్కడి పేదలకు ఉపాధి హామీ పనులు లేకుండా చేశారని మండిపడ్డారు. సిరిసిల్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల వివరాలను కేటీఆర్ సహా అందరికీ పంపిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని... మీరు ఓటు వేస్తే, తాను సిరిసిల్లను అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వ్యభిచారం చేస్తోందని సంజయ్ అన్నారు. పార్టీ మారినట్లు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ... స్పీకర్ కేసు కొట్టేయడం దారుణమని చెప్పారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ స్థానంలో ఉండి... చరిత్రహీనులు కావద్దని సూచించారు.

## అందుకే పవన్‌ను మేం దిష్టి కల్యాణ్ అంటాం

-మొదటిపేజీ తరువాయి

భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.
తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

# స్థానిక సంస్థల్లో బీసీల కోటా ఖరారుకు డెడికేటెడ్ కమిషన్

-మొదటిపేజీ తరువాయి

అమలులో లేనందున ఈ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు నివేదించారు. తానే కేంద్రంతో మాట్లాడతానని, న్యాయపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకుని పక్కాగా బిల్లును రూపొందించాలని చంద్రబాబు నిర్దేశించారు. తుది రూపు తర్వాత మంత్రివర్గ ఉపసంఘం ముందు కూడా దీన్ని పెట్టి చర్చించాలని సూచించారు. వెనుకబడిన వర్గాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, వారికి ప్రయోజనం కలిగేలా పథకాలను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.

**మైక్రో ఆంత్రప్రెన్యూర్లుగా బీసీలు..**

వెనుకబడిన తరగతులకు చెందిన వారికి మైక్రో ఆంత్రప్రెన్యూర్లుగా, ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆదరణ-3 పథకం కింద కులవృత్తులవారీగా ఆధునిక పరికరాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రూ.60 కోట్ల సాస్కీ నిధులతో రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాల నిర్మాణంతోపాటు సురక్షిత నీటి కోసం ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. 814 వసతి గృహాల్లో మార్చి నాటికి ఆర్వో ప్లాంట్ల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఆహార నాణ్యతపైనా ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల ఆరోగ్యం, విద్య సహా అన్ని అంశాల్లోనూ బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలని సూచించారు. బీసీ విద్యార్థులకు విద్యాపరమైన అంశాల పర్యవేక్షణకు అపార్ ఐడీలను నమోదు చేసి అనుసంధానించాలన్నారు.

**బీసీ భవనాలను పూర్తి చేయాలి**

రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న బీసీ భవనాలను పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. 6 రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా మార్చాలన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్లను తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.

**డ్వాక్రా ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండింగ్: సీఎం**

డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్ కోసం 'స్వయం' అనే పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు ఖరారు చేశారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించే అంశంపై బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. బ్రాండింగ్‌కు అధికారులు ప్రతిపాదించిన వివిధ పేర్లు, లోగోలను ఆయన పరిశీలించారు. లోగో ఖరారుకు డ్వాక్రా మహిళల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. మెజారిటీ అభిప్రాయం మేరకు ఖరారు చేయాలని చెప్పారు. 'డ్వాక్రా మహిళలు అద్భుతమైన ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. వాటికి మంచి మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్థానికంగా ఉండే మార్కెట్లే కాకుండా.. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను కూడా ఆకర్షించేలా బ్రాండింగ్ ఉండాలి' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# నాణ్యతకు అధిక ప్రాధాన్యతనిస్తూ లక్ష్యాలు సాధించాలి

- ఇకపై రోజుకు 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి,
- 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి
- 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలి
- ఏరియా జీఎంలకు సీఎండీ డి.కృష్ణ భాస్కర్ ఆదేశం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 04,నిర్దేశిత లక్ష్యాల సాధనతో పాటు ముఖ్యంగా నాణ్యత కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,నాణ్యత గల బొగ్గును మాత్రమే వినియోగదారులు కోరుతున్నారని, ఈ దిశగా అన్ని రకాల చర్యలు తీసుకోవాల్సిందిగా సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డి. కృష్ణ భాస్కర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన బొగ్గు ఉత్పత్తి, రవాణా, నాణ్యత తదితర అంశాలపై సంస్థ డైరెక్టర్లు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యత గల బొగ్గును మాత్రమే స్వీకరిస్తున్నారని, కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు గట్టి చర్యలు తీసుకోవాలని ప్రతీ అధికారి, ఉద్యోగి ఈ దిశగా శ్రమిస్తేనే సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది పలు కారణాల వల్ల నెలవారీ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కొంత వెనుకబడి ఉన్నామని, అయినప్పటికీ ఈ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ప్రతీ రోజూ కనీసం 2.20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.40 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 15.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యంగా పనిచేయాలన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు తమ ఏరియాల్లో సాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్, ఫైనాన్స్) గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం)ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ స్వప్న మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి.

- ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులుమామిడి వెంకట్ రెడ్డి డిమాండ్
- న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 4.
అడ్వకేట్ స్వప్న మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, న్యాయవాద రక్షణ చట్టం లేకపోవడం ద్వారానే రాష్ట్ర వ్యాప్తంగాదాడులు జరుగుతున్నాయని న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. చేవెళ్ల కోర్టు నందు అడ్వకేట్ గా ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న పై వారి సోదరుడు ఆస్తి వివాదాలు విషయం లో అత్యంత కిరాతంగా దాడి చేసి ఆమే మరణం నకు కారకులైన వారిని కఠినంగా ,చట్ట పరముగా శిక్ష వేయాలి అని అల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు ) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది వెంటనే తగు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు అన్నారు.
ఐ లు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్కదువు సోమయ్య జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య,ఎండి నిహాల్, సహాయ కార్యదర్శి సీసా శ్రీనివాస్, సుధ గాని శ్రీహరి,చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్ తదితరులు పాల్గొన్నారు

## పొంచి ఉన్న ప్రమాదం .. నడిరోడ్డుపై గుంట.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ఖమ్మం జిల్లా చింతకాని మండలం ఖమ్మం టు బోనకల్ ప్రధాన రహదారి రోడ్డుపై గుంట పడి వాహనదారులు తీవ్ర ఆందోళన కు గురవుతున్నారు గతవారం రోజుల క్రితం పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ సరిహద్దులు బోనకల్లు రోడ్డుపై మామిడి తోట పక్కన ఉన్న రోడ్డుపై ఇసుక ట్రాక్టర్ ఓవర్ లోడ్ తో వెళ్తున్న ట్రక్కు ఊడి రోడ్డు మీద పడి భారీ గుంట పడిందని తక్షణమే ఆర్ ఢ బి అధికారులు స్పందించి ఆ గుంటను పూడ్చి ప్రజలను ప్రమాదాల భారీ పడకుండా కాపాడాలని ఆర్ఢ బి అధికారులును కోరుతున్న వాహనాదారులు



## మంచి ఉన్నంత కాలమే మర్యాద.. లేదంటే యుద్ధమే!



- శక్తి ఇచ్చారు.. అభివృద్ధి చేసి చూపిస్తా!
- ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం : మంత్రి పొంగులేటి

సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం : "రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.

రావణ కాష్టాన్ని పారద్రోలారు..

రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు.

పార్టీ రంగులు చూడబోం..
పేదరికమే ప్రామాణికం

సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు.

పెద్ద కొడుకుగా బాధ్యత నాది..

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక మేటి (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలు చెప్పే వారిని కాకుండా, పని చేసే వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.

డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పండి

ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు), నూకల రామ్మోహన్ రెడ్డి (28వ వార్డు), వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# పాముకు పాలు పోశాం.. అది విషం కక్కింది!

- బీఆర్ఎస్ 'రంగుల' మోసాలపై పొంగులేటి నిప్పులు
- ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు?
- కల్లూరు గడ్డపై 'గులాబీ' గూండాయిజం సాగనివ్వం!

సికె న్యూస్ ప్రతినిధి కల్లూరు : "అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని అసమర్థులు.. ఇప్పుడు రంగురంగుల కండువాలు వేసుకుని మాయ మాటలతో వస్తున్నారు. గతంలో మనం ఒక వ్యక్తిని నమ్మి గెలిపించుకుంటే.. పాముకు పాలు పోసినట్లు అయ్యింది. ఆ పాము ఇప్పుడు విషం కక్కుతోంది!" అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై ధ్వజమెత్తారు. బుధవారం కల్లూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రోడ్ షోలో ఆయన ప్రసంగం విపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది.

సొల్లు పురాణాలు చెప్తే సరిపోతుందా

వార్డుల్లోకి వస్తున్న బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. "మీ దగ్గర ఎమ్మెల్యే లేడు, మంత్రి లేడు, పోనీ నిధులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి లేడు. మరి ఏముందని ప్రగల్భాలు పలుకుతున్నారు? ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు స్పష్టంగా చెప్పండి" అని సవాల్ విసిరారు. మభ్యపెట్టే మాటలు, సొల్లు పురాణాలు చెప్పి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తే కల్లూరు ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

చందాలకి.. దందాలకి ఇక సెలవు!

గత ప్రభుత్వంలో సాగిన చందాల, దందాల రాజకీయాలకు ఈ గడ్డపై ఇక స్థానం లేదని మంత్రి స్పష్టం చేశారు. విపక్ష నాయకులు, వారి తొత్తులు అహంకారంతో మాట్లాడుతున్నారని, వారి అహంకారాన్ని అణిచివేయాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. "ఇది నా గడ్డ.. నా ఊరు. ఇక్కడ పుట్టి పెరిగిన వాడిగా చెప్తున్నా.. అభివృద్ధి చేసే సత్తా నాకుంది. చేతకాని వారు పగటి కలలు కంటున్నారు" అని ఎద్దేవా చేశారు.

అసమర్థులకు బుద్ధి చెప్పే విప్లవం..

20కి 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీఆర్ఎస్ అసమర్థతకు చరమగీతం పాడాలని మంత్రి పిలుపునిచ్చారు. నాయకులు రానక్కర్లేదని, ప్రజలే ఒక విప్లవంలా కదిలి హస్తం గుర్తుకు ఓటు వేసి విపక్షాల అడ్రస్ గల్లంతు చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## 26వ వార్డు అభ్యర్థిగా సింగన బోయిన నరసింహ.

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 4.
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బోనగిరి మున్సిపల్ 26వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సింగన బోయిన నరసింహ పోటీ చేసినారు.
ప్రచారంలో భాగంగా 26వ వార్డు ఓటర్లను కలుసుకుంటూ గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ చేయి గుర్తు పై ఓటు వేసి ఒక్కసారి ఆశీర్వదించాలని కోరుతూ ప్రచారం నిర్వహించినారు.
ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని 24 గంటలు మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని 26వ వార్డుకు కావలసిన అభివృద్ధికి నిధులు ఎమ్మెల్యే ద్వారా తీసుకొచ్చి అభివృద్ధి చేపిస్తానని 26వ వార్డుకు సంబంధించిన ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న నన్ను నేరుగా సంప్రదించవచ్చని ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తూ మీడియా ద్వారా ఓటర్లను కాలనీవాసులను బస్తీ వాసులను కోరుతూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వీరపాక నరసింహ కొత్త మల్లేష్ బొంకూరి బాలరాజు బోల శ్రీనివాసు హీరపాక గిరి మరియు అధిక సంఖ్యలో కాలనీ మహిళలు 26వ వార్డు కాలనీ మహిళలు యువకులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించి ప్రచారం చేసినారు.

## 8వ వార్డు అభ్యర్థిగా ఇట్టబోయిన సబితా గోపాల్.

## ప్రచారంలో ముందున్న ఇట్టబోయిన సబిత గోపాల్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 4.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మునిసిపల్ 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఇట్టబోయిన సబిత గోపాల్ 8 వ వార్డు నెంబర్ గా పోటీ చేసినారు.
ప్రచారంలో భాగంగా అభ్యర్థి ఇట్టబోయిన సబితా గోపాల్ మీడియాతో మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని..
గత 20 సంవత్సరాల నుండి ప్రజలకు సేవ చేసుకుంటూ ప్రజా సేవలో నిమగ్నమై ఉన్నానని 8వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్యనైనా తీర్చడానికి 24 గంటలు అందుబాటులో ఉంటానని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించినారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏడబోయిన శ్రావణ్ కుమార్ ఈసం సందీప్ కస్తూరి సత్యనారాయణ బందేల మల్లేశం బందెల ఎల్లయ్య కట్ట సురేష్ ఈసిం హర్షవర్ధన్ గద్దె నాగేష్ దొడ్డి ఉపేందర్ జవ్వాజి అమరేందర్ గడ్డం యాదగిరి మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు బస్తీ వాసులు యువకులు పాల్గొన్నారు.

## నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం -- తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహణ....



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ : ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 4ను పురస్కరించుకుని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం మరియు తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీ ఏ. ఆలప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్యాన్సర్ అన్ని వయసుల వారికీ సోకే ప్రమాదకర వ్యాధి అని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు జీవనశైలిని పాటించడం ద్వారా దీన్ని నివారించవచ్చని సూచించారు. జంతుశాస్త్ర అధ్యాపకురాలు ఉషా మాట్లాడుతూ శరీరంలోని కణ విభజన క్రమం తప్పితే అనియంత్రితంగా కణాలు పెరిగి కణతులుగా మారి క్యాన్సర్‌కు దారి తీస్తాయని వివరించారు. మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. మల్లయ్య మాట్లాడుతూ 2000లో ఫ్రాన్స్‌లో జరిగిన 'ప్యారిస్ చార్టర్ ఎగైనెస్ట్ క్యాన్సర్' తీర్మానం ఆధారంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయడం దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 13 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు.
చరిత్ర అధ్యాపకుడు కృష్ణార్జున మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశల్లోనే గుర్తిస్తే నయం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, తెలంగాణలో వైద్యం అందుబాటులో ఉందని, విద్యార్థులు తమ కుటుంబాలు మరియు సమాజంలో అవగాహన కల్పించాలని సూచించారు.
అదేవిధంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి 4, 2025న తెలంగాణ అసెంబ్లీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో కులగణన సర్వే నివేదిక, ఎస్సీ ఉపవర్గీకరణ నివేదికలను ఆమోదించడం బలహీన వర్గాల సామాజిక న్యాయ సాధనలో కీలకమైన అడుగుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అయూబ్, శ్రీనివాసరావు, రాంబాబు, నాగేశ్వరరావు, వీరాంజనేయులు, ఐలేశ్వర్, చరణ్, యశోద తదితరులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచార కమిటీ నియామకం

- వివరాలు వెల్లడించిన తుంబూరు దయాకర్ రెడ్డి
- కన్వీనర్ గా మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, కో కన్వీనర్లుగా బైరు హరినాథ్ బాబు, రామ్మూర్తి నాయక్ నియామకం



**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం :** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల పర్వంలో కాంగ్రెస్ పార్టీ తమ ప్రచార వ్యూహాలకు పదును పెట్టింది. ఈ మేరకు మున్సిపాలిటీ పరిధిలో పార్టీ ప్రచార కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించినట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు.

ప్రచార కమిటీ కన్వీనర్‌గా మద్దినేని బేబి స్వర్ణకుమారిని, కో–కన్వీనర్లుగా బైరు హరినాథ్ బాబు, రామ్మూర్తి నాయక్ లను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. కమిటీ సభ్యులుగా కళ్ళెం వెంకటరెడ్డి, గోనె భుజంగ రెడ్డి, బానోత్ కిషోర్, గణపారపు వీరన్న,అంబటి సుబ్బారావు, వెంపటి రవి, అజ్మీర అశోక్ నాయక్, షేక్ హుస్సేన్ , బాధ్యతలు నిర్వహించనున్నారు. పార్టీ శ్రేణులను ఏకోన్ముఖులను చేస్తూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేలా ఈ కమిటీ కృషి చేయనుందని దయాకర్ రెడ్డి తెలిపారు.

## చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలి.....


- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై పిల్లలకు చిన్నతనం నుంచే అవగాహన
- జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అదనపు కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం, మహిళా–శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలిక దినోత్సవ వేడుకల సందర్భంగా బాలల సదనం పిల్లలు స్వాగతం స్వాగతం అంటూ చేసిన నృత్య ప్రదర్శన, ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాజెక్ట్ అంగన్వాడీ పిల్లలు వెల్ బేబీషో ప్రదర్శన ఆకట్టుకొనగా, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై కేజీబీవీ విద్యార్థినులు నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో చిన్నారి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి మహిళా–శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దాదాపు 1000 విద్యా సంస్థలలో పర్యటించి పిల్లలకు చిన్నతనంలోనే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించామని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై ప్రతి ఇంట్లో పిల్లలకు మనం అవగాహన కల్పించాలని, పిల్లలు ప్రతి విషయం మనతో పంచుకునేలా వారికి స్వేచ్ఛ కల్పించాలని అన్నారు. ఇంట్లో ఉన్న మగ, ఆడపిల్లలకు సమానంగా ఇతరులను ఎలా గౌరవించాలో నేర్పాలని అన్నారు. చిన్నతనం నుంచే సెల్ ఫోన్ పిల్లలకు అలవాటు చేయవద్దని అన్నారు. పిల్లల పెంపకం లోని ప్రతి దశలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ అన్నారు. చిన్నతనం లోనే పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలని అన్నారు. పిల్లలకు మంచి చదువుతో పాటు సంస్కారం కూడా ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంటుందని అన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే ఇతరులను గౌరవిస్తూ సమానత్వంతో ఎలా జీవించాలో నేర్పాలన్నారు. పిల్లలు మన ప్రవర్తన నుంచి చాలా నేర్చుకుంటారని, ఇంట్లో మనం సమానత్వం పాటిస్తే పిల్లలు అది చూసి వారు అలాగే జీవిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పిల్లల మధ్య ఎటువంటి బేధ భావం చూపించకుండా పెంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై సమావేశంలో అదనపు కలెక్టర్ చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, సిడబ్ల్యుసి చైర్మన్, ప్రతినిధులు, సిడిపిఓ., డి. హెచ్. ఈ. డబ్ల్యూ సమీన్, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి డెకరేషన్, లైటింగ్ సౌండ్ సిస్టం యూనియన్ ఎన్నిక...

అధ్యక్షుడిగా గుమ్మడోజు తిరుపతి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),ఫిబ్రవరి 04,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల డెకరేషన్, లైటింగ్, సౌండ్ సిస్టం యూనియన్ ను ఎకగ్రీవంగా బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు.

డెకరేషన్ యూనియన్ లో 38మంది సభ్యులు సమావేశంలో ఏర్పాటు చేసుకున్నారు. డెకరేషన్, లైటింగ్, సౌండ్ సిస్టం అధ్యక్షుడిగా గుమ్మడోజు తిరుపతి, ఉపాధ్యక్షుడు గుగులోత్ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈసం రాజేష్, కార్యదర్శి భూక్య కిషన్, కోశాధికారి ఊకే లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు .జాల మురళి, నల్లమాస శంకర్ గౌడ్, ధరవత్ లాలు, మాదే అనిల్ కుమార్, సిలివేరు శ్రీనివాస్, ధరవత్ సురేష్, భూక్య వెంకీ,కుమార్, దొడ్డ వెంకటేశ్లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పదవ తరగతి, ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి
- నాణ్యమైన విద్యతో ప్రభుత్వ గురుకులాలకు పెరుగుతున్న ప్రజాదరణ
- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో నిర్వహించిన సోషల్ జస్టిస్ డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం**

పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

బుధవారం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ సామాజిక ప్రతిజ్ఞ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజంగా తెలంగాణలో నిర్మించే దిశగా ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను విజయవంతంగా నిర్వహించి, రిపోర్టును ఫిబ్రవరి 4, 2025న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిందని అన్నారు.

కుల, మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడం కోసం సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. సామాజిక న్యాయం ఉన్న సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వినియోగించుకుంటూ పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు.

పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేసి మంచి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన డైట్, కాస్మొటిక్ ఛార్జీలు, ఇతర మౌళిక వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు.

ప్రభుత్వ గురుకులాలకు ప్రజల నుంచి మంచి డిమాండ్ ఉందని అన్నారు. మంచి విద్యాసంస్థల్లో నేడు పిల్లలు చదువుతున్నా రని, అనేక ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ల్యాబ్, క్రీడలు ఆడేందుకు వసతులు మన గురుకులాల వద్ద ఉన్నాయని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు మనం ఇచ్చే అతి పెద్ద బహుమతి అవుతుందని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లో రిగ్రెట్ ఫీల్ కాకుండా ఉండాలని అన్నారు.

చదువు, క్రీడలు, మనం చేసే పనిలో పిల్లలు తమ ఎనర్జీనీ 100 శాతం అందించాలని అన్నారు. విజయం వెంటనే రాదని, అనేక ఓటములు, అడ్డంకులను అధిగమిస్తేనే మంచి విజయం సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే 10, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల తహసీల్దారు ఉషా శారద , ఎంపిడివో బి. సురేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రాష్ట్రంలో మొట్టమొదటి ప్రాజెక్ట్.. సమర్థ నిర్వహణతో ఆదర్శంగా నిలవాలి
- ఎర్రుపాలెం మండలం రాజుపాలెం లో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం,** ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. త్వరలో పవర్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. ప్రతిరోజు 12 నుండి 15 వేల ఆదాయం రానున్నదని, ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చు 1.50 కోట్లు కాగా, 2 కోట్ల ఋణం అవసరమని, ఇందులో 85 లక్షల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నిర్వహణ ఖర్చులు పోను మొదటి, రెండు సంవత్సరాలు 4 లక్షలు, మూడవ సంవత్సరం 5 లక్షలు, ప్రతి సంవత్సరం పెరుగుతూ, 11వ సంవత్సరం 10 లక్షలు, 12వ సంవత్సరం 16 లక్షలు, ఇలా 13వ సంవత్సరం నుండి ఋణం తీరగానే 40 లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. 25 సంవత్సరాల వరకు ఆదాయం వస్తుంటుందని, కనీసం నిర్వహణను బట్టి, మరికొన్ని సంవత్సరాలు ఆదాయం రావచ్చని కలెక్టర్ తెలిపారు.

చైతన్య మండలి మహిళా సమాఖ్యచే నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, డిపిఎం శ్రీనివాస్, ఏపీఎం హరినాథ్, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు వి. జ్యోతి, రత్నకుమారి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఎర్రుపాలెంలో 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం,** ఎర్రుపాలెం మండల కేంద్రంలో అత్యాధునిక వైద్య వసతులతో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో బుధవారం తనిఖీలు చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. మాతృశిశు సంరక్షణ, అత్యవసర వైద్యం, సాధారణ చికిత్సలు, ల్యాబ్ సేవలు తదితర అన్ని సదుపాయాలు ఈ కేంద్రంలో కల్పించనున్నట్లు తెలిపారు.

నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే, పనుల పురోగతిపై తరచూ నివేదికలు సమర్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, వైద్య శాఖ ఇ ఇ ఉమామహేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

అభివృద్ధి పనుల పూర్తి, ప్రజా దరఖాస్తుల పరిష్కారంపై వివిధ శాఖల మండల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం** ప్రజా దరఖాస్తుల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల ఎర్రుపాలెం మండల స్థాయి అధికారులతో ప్రజా దరఖాస్తుల పరిష్కారం, అభివృద్ధి పనుల పూర్తిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అమలు చేయాలన్నారు. సక్సేషన్ దరఖాస్తుల పరిష్కారం వెంట వెంటనే చేయాలన్నారు. 60 రోజులకు పైబడి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ వుండరాదన్నారు. వారంలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేసి నివేదికను సమర్పించాలన్నారు. విద్యార్థులకు సంబంధించి జనన, కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీచేసేలా చర్యలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. మండలంలో 675 ఇండ్లు మంజూరు కాగా, కేవలం 9 ఇండ్లు మాత్రమే పూర్తి కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి విడతల వారీగా ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభించని ఇండ్ల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో వైద్య, ఆరోగ్య శాఖచే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలన్నారు. ఇడిడి రిజిస్టర్ ప్రకారం ప్రతి కేస్ ఫాలో అప్ చేయాలన్నారు. ఇమ్యునైజేషన్ వంద శాతం జరగాలన్నారు. మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో టిఫా యంత్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు, గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో 10 లక్షలతో భవనాల నిర్మాణం చేపట్ట వచ్చని, ఈ దిశగా మంజూరులు పొందాలన్నారు. ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాలు, బ్లాక్ స్పాట్ లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ శాఖలచే చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. మండలంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. మల్బరీ ప్లాంటేషన్ పెంచాలన్నారు. ఇందిరా మహిళా డెయిరీ విజయవంతం చేయాలన్నారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందిస్తుందని, ఎర్రుపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమీక్ష లో ఎర్రుపాలెం మండల తహశీల్దార్ ఉషా శారద, ఎంపిడివో బి. సురేందర్, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

# శివశక్తి నగర్‌లో సీసీ రోడ్లకు శంకుస్థాపన..

- 16.50 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం..
- ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సికె న్యూస్ ప్రతినిధి** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శివశక్తి నగర్‌లో దాదాపు 16.50 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. హయత్ నగర్ డివిజన్‌లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. శివశక్తి నగర్ వాసుల దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించడం సంతోషకరమని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా, నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడి, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. ప్రజల సహకారంతో హయత్ నగర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్, కాలనీ అధ్యక్షులు యెర్ర శ్రీకాంత్, జి. ఆంజనేయులు, ఆర్. రమేష్, కే. పులయ్య, ఉపేందర్, సోమి రెడ్డి, వెంకటేష్, మల్లికార్జున్, పవన్ కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# 57 డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నాగలక్ష్మి విస్తృత ప్రచారం





**భద్రాది కొత్తగూడెం సికె న్యూస్ ప్రతినిధి** కొత్తగూడెం కార్పొరేషన్ 57 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముప్పాని నాగలక్ష్మి, సోమిరెడ్డి దంపతులు జోరుగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. బుధవారం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను నేరుగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ హామీలను వివరించారు. డివిజన్‌లో తాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, మహిళలు మరియు యువత సంక్షేమం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నాగలక్ష్మి హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుభవాన్ని వివరించారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా ప్రచారం నిర్వహించి, ప్రతి ఓటరిని కలుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్.ఆర్ అండ్ బీజీ ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** :ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం పట్టణంలోని ఎస్.ఆర్ అండ్ బీజీ ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జూ వాలజీ విభాగం మరియు భాగ్య సెల్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పీహెచ్‌సీ కూసుమంచి వైద్యాధికారి డా. ఈ. సాయి కుమార్ గారు ముఖ్య వ్యక్తిగా హాజరై పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా క్యాన్సర్ గురించి విస్తృతంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఉద్దేశ్యం ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం, సకాలంలో నిర్ధారణ చేసి సరైన చికిత్స అందించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమేనని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా లక్షల మందిని ప్రభావితం చేస్తున్న క్యాన్సర్ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా ఉందని తెలిపారు. అనారోగ్యకరమైన జీవనశైలి, పొగాకు వినియోగం, మద్యం సేవనం, జంక్ ఆహారం, శారీరక చురుకుదనం లేకపోవడం వంటి కారణాలు క్యాన్సర్‌కు దారితీస్తాయని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం, క్రమమైన వ్యాయామం, పొగాకు రహిత జీవనం మరియు అవసరమైన సమయంలో స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తించి నియంత్రించవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా నివారణే ఉత్తమ చికిత్స అనే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం.డి. జకీర్, వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ శ్రీనివాస్, విభాగాధిపతి చంచు రత్నయ్య, భాగ్య సెల్ సమన్వయకర్త బి. వెంకటేశ్వర్లు, డా. ఎం. సునందతో పాటు వైద్య విభాగం నుండి వి. సుబ్రహ్మణ్యం (డెమో), రమణ (డీవీఎల్‌ఎం), సత్యనారాయణ (ఎన్‌సీడీ జిల్లా సమన్వయకర్త) తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు శుభవార్త

## బాగా చదివితే బంగారు భవిష్యత్... టెన్త్ విద్యార్థులకు భారీ ప్రోత్సాహకాలు




**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 05 2026:** ఏన్కూరు మండలం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ టెన్త్ క్లాస్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఏన్కూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ బురదరఘువపురం పాఠశాలలో ఘనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) నాగిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏన్కూరు మండల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ హనుమంతరావు, కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ ఉపేందర్, డెవలప్మెంట్ ఆఫీసర్లు కిషోర్, శ్రీనివాస్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎంఈఓ నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించేందుకు ఇటువంటి ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు వివరించిన ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం కింద మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులు విద్యార్థులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయి టాపర్‌కు రూ.5 లక్షలు, ద్వితీయ స్థానానికి రూ.3 లక్షలు, జిల్లా స్థాయి టాపర్‌కు రూ.2 లక్షలు అందజేయనున్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల టాపర్లకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున, 612 మండలాల టాపర్లకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న మరియు 2026 మార్చిలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఈ ప్రయోజనం వర్తిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు సూచించారు.

కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ, చదువుపై మరింత దృష్టి సారించేలా స్ఫూర్తినిచ్చిందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# హాఫీజ్పేట్ మైత్రి నగర్‌లో వెంకటేశ్వర స్వామి దివ్య తిరుకళ్యాణ మహోత్సవం



**శేరిలింగంపల్లి, సికె న్యూస్ ప్రతినిధి** హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్‌లో గల శ్రీ శ్రీ శ్రీ అలివేలుమంగా గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో పంచాదశ (15వ) వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య తిరుకళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగింది.


ఈ కార్యక్రమానికి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ, వెంకటేశ్వర స్వామి కల్యాణం కన్నుల పండుగగా అత్యంత వైభవంగా జరిగిందని అన్నారు. స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, స్వామి ఆశీస్సులు సమస్త ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.


ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, రాధాకృష్ణ, సుబ్రమణ్యం, రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బారావు, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



# 11వ డివిజన్‌లో కవడగాని కళ్యాణి విస్తృత ఎన్నికల ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న భద్రాచల ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, తోట దేవి ప్రసన్న, నాగ సీతారాములు





**భద్రాద్రి కొత్తగూడెం సికె న్యూస్ ప్రతినిధి** :కొత్తగూడెం కార్పొరేషన్ లోని 11వ డివిజన్ లో ఎన్నికల వేళ ప్రచారం ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో 11వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవడగాని కళ్యాణి, పరమేష్ దంపతులు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ప్రధాన వీధులు, కాలనీలు, నివాస ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఆమె, స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కవడగాని కళ్యాణి మాట్లాడుతూ, "11వ డివిజన్‌ను అభివృద్ధి పథంలో నడిపించడమే నా ప్రధాన లక్ష్యం. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తూ, ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాను" అని తెలిపారు. మహిళలు, యువత, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. డివిజన్ అభివృద్ధి కోసం కవడగాని కళ్యాణి చేస్తున్న ప్రచారం ప్రజల్లో మంచి స్పందన పొందుతోందని కార్యకర్తలు పేర్కొన్నారు.

కవడగాని కళ్యాణికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న నేతలు

కవడగాని కళ్యాణికి మద్దతుగా కంగాల గుంపు,గౌతమ్ నగర్ ప్రాంతంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, టిపిసిసి నాగ సీతారాములు, జిల్లా యూత్ నాయకులు చీకటి కార్తీక్, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు పాల్గొని, కంగాల గుంపు సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## కులగణనపై ఓబీసీల సందేహాలు..

అసలే బీసీలను బీజేపీ ప్రభుత్వం పట్టించుకుంటోంది అంతంతమాత్రమే!! ఇప్పుడు జనగణనలో కులగణనను కేంద్రం చేస్తున్నప్పటికీ ఓబీసీ కాలం క్యాస్ట్ లేకపోవడం తీరని అన్యాయం. జాతీయ జనగణనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న కులగణన డాక్యుమెంట్‌లో ఎస్సీ, ఎస్టీల కాలమ్ పెట్టినప్పటికి ఓబీసీ కాలమ్ లేకుండా కులం అనే కాలమ్ మాత్రమే పెట్టి బీజేపీ ప్రజలను మోసం చేస్తోంది.దేశ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు సరైన లెక్కలే లేవని, బీసీలకు అందాల్సిన రిజర్వేషన్ అందడం లేదు. ఇక తాజా కులగణనలో బీసీ కాలమ్ లేకపోవడం యావత్ బీసీ ప్రపంచానికే ప్రమాదకరం.. ఇప్పటికే బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారిని వాడుకుంటున్నారు.. 75 ఏళ్లుగా బీసీల కులగణన లేకపోవడం దురదృష్టకరం, 33 అంశాల్లో ప్రత్యేకంగా 'బీసీ కాలమ్' ఉండాలి. అన్ని వర్గాలకు న్యాయం జరగాలని అన్నారు. అందుకోసం కులగణనలో ఎస్సీ, ఎస్టీలలో పాటు బీసీలకు కాలమ్ ఉండాలి!


జనగణన 2021లో చేయాల్సి ఉండగా కొవిడ్ కారణంగా చేయలేదు. కులగణనపై అన్ని రాష్ట్రాల్లో డిమాండ్ రావటంతో కేంద్రం అందుకు అంగీకరించిందని స్పష్టంగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీల కాలం పెట్టి, ఓబీసీ అని లేకుండా కులం అనే కాలం మాత్రమే డాక్యుమెంట్‌లో పెట్టారు. బీసీల విషయంలో ఎంత గందరగోళం ఉంటుందో ఆలోచించాలి.. కుల గణన విషయంలో బీజేపీ మాట తప్పినట్టు స్పష్టంగా తెలుస్తోంది. కులగణలో కులం కేటగిరీతో పాటు సబ్ కేటగిరీ ఉండాలి. జనగణనలో బీసీలను మోసం చేసే కుట్ర జరుగుతోంది. కులాల పేర్లతో పంచాయితీ పెట్టి ప్రజలను విడదీయడమే వీరి ప్లాన్ అని అనిపిస్తోంది. 1953లో, 1979లో, 2017లో ఏర్పడిన బీసీ కమిషన్ల సిఫార్సులు అరకొరగానే అమలయ్యాయి. ఒక కమిషన్ గడువును 13 సార్లు పొడిగించినా ఇంతవరకు నివేదికను ప్రభుత్వానికి సమర్పించలేదు. 2011లో జరిగిన సామాజిక ఆర్థిక కుల గణన వివరాలు ఉన్నాయని చెప్పిన కేంద్రం ఆ వివరాలు ఎందుకో బయట పెట్టకుండా దాటవేసింది. దేశంలో సగానికి పైగా జనాభా ఉన్న బీసీల విషయంలో కేంద్రం లెక్కలేనితనం చూపడం దారుణమైనది. దేశంలో బీసీలు ఎంతమంది ఉన్నారు వీళ్ల ఆర్థిక స్థితి గతులేమిటి వీరి చదువులు ఎలా ఉన్నాయి వీరి ఉద్యోగ అవకాశాలేమిటి లాంటి విషయాలలో ఇప్పటి వరకూ ఓ క్లారిటీ లేదు.. పశువుల, వన్య ప్రాణుల లెక్కలను క్రమం తప్పకుండా తీసే ప్రభుత్వానికి, బీసీ లెక్కలు తీయాలన్న విజ్ఞతను కనబరచపోవడం అమానవీయం. బీసీలను పశు వులకన్నా తక్కువ చేసి చూడడం దుర్మార్గం. దేశంలో మెజారిటీ ప్రజలైన బీసీల అభివృద్ధిని, సంక్షేమాన్ని గాలికి వదిలేసి మాది ప్రజారంజక ప్రభుత్వం అని చెప్పుకోవడం సిగ్గుచేటు. హక్కుల సాధనకు ఉద్యమించిన రైతులను జైళ్లపాలు చేశారు.. ఉద్యమకారులపై పి.డి., ఉగ్రవాద చట్టాలను అమలు చేశారు. ఇలాంటి చర్యలు గతంలో ఎప్పుడూ ఈ దేశంలోని ప్రజలు ఎదుర్కొలేదు. ఇప్పటికైనా బీసీల ప్రధాన డిమాండ్‌ను పూర్తి చేయడం కేంద్రానికి కూడా చాలా మంచిది. దేశంలో బీసీల జనాభా 70 కోట్లు, మొత్తం జనాభాలో ఇది 56% అని అంచనా. 90 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే కొనసాగుతున్న రిజర్వేషన్లు.. కులాల లెక్కలతోనే బీసీల అసలు జనాభా తెలుస్తుంది. కుల గణన చేపట్టాలంటూ డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. పది సంవత్సరాలకు ఓ సారి దేశంలో జనాభాను లెక్కిస్తున్నా.. అందులో దళితులు, ఆదివాసీల సంఖ్య పైన మాత్రమే స్పష్టమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. అయితే జనాభాలో ఓబీసీతో పాటు ఏఏ కులాల వారు ఎంతమంది ఉన్నారన్న సమగ్ర సమాచారం సేకరించడం లేదు. దేశంలో బడుగు, బలహీన వర్గాలకు బీజేపీ పార్టీ దశాబ్దాలుగా తీవ్ర అన్యాయం చేస్తూనే ఉంది. సామాజిక న్యాయం పేరుతో మాటలు చెప్పే బీజేపీ, అధికారంలో ఉన్న చోట బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించ డంలో పూర్తిగా విఫలమైంది. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలంటే రిజర్వేషన్ల పెంపు తప్పనిసరి. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకుని అమలు చేయాలి.

# 30 నిమిషాలు ఇలా నడిస్తే శరీరంలో జరిగే మార్పులు ఊహించలేరు




మనమందరం ఏదో ఒక సమయంలో అనుకుంటాం..నేను రేపు ఖచ్చితంగా జిమ్‌కి వెళ్తాను, లేదంటే వ్యాయామం చేస్తాను అని. కానీ ఉదయం నిద్రలేమి, చలి వాతావరణం, అత్యవసర పనులు లేదంటే, మరితనం కారణంగా ఆ వాయిదా వేయబడుతుంది. అటువంటి పరిస్థితిలో ఒక సులభమైన మార్గం ఉంది..జిమ్‌ను వదిలేసి నడవడం ప్రారంభించండి. కానీ గుర్తుంచుకోండి, ఇది కేవలం తీరికగా నడవడం కాదు. మీరు నిజంగా దాని ప్రయోజనాలను కోరుకుంటే, మీరు ప్రతిరోజూ గంటకు సుమారు 5 కిలోమీటర్ల వేగంతో 30 నిమిషాలు నడవాలి. ఇది కేవలం నడవడం మాత్రమే కాదు, సరిగ్గా నడవడం కూడా ముఖ్యం. చాలా మంది నేను రోజంతా నడుస్తాను అని అంటారు. కానీ ఇంటి పనులు చేయడం, దుకాణానికి వెళ్లడం లేదా ఆఫీసు చుట్టూ తిరగడం వ్యాయామం కాదు. ఫిట్‌నెస్ నడక భిన్నంగా ఉంటుంది. ఇందులో కొంచెం వేగవంతమైన వాకింగ్, లోతైన శ్వాస, శరీరం వెడెక్కాల్సి ఉంటుంది. గంటకు 5 కి.మీ వేగంతో నడవడం వల్ల హృదయ స్పందన రేటు సరైన స్థాయికి పెరుగుతుంది. ఇది మధ్యస్థ స్థాయి. ఇక్కడ శరీరం కొవ్వును కాల్చడం, శక్తిని పెంచడం ప్రారంభిస్తుంది. ఇది కేవలం నడవడం మాత్రమే కాదు, సరిగ్గా నడవడం కూడా ముఖ్యం. చాలా మంది నేను రోజంతా నడుస్తాను అని అంటారు. కానీ ఇంటి పనులు చేయడం, దుకాణానికి వెళ్లడం లేదా ఆఫీసు చుట్టూ తిరగడం వ్యాయామం కాదు. ఫిట్‌నెస్ నడక భిన్నంగా ఉంటుంది. ఇందులో కొంచెం వేగవంతమైన వాకింగ్, లోతైన శ్వాస, శరీరం వెడెక్కాల్సి ఉంటుంది. గంటకు 5 కి.మీ వేగంతో నడవడం వల్ల హృదయ స్పందన రేటు సరైన స్థాయికి పెరుగుతుంది. ఇది మధ్యస్థ స్థాయి. ఇక్కడ శరీరం కొవ్వును కాల్చడం, శక్తిని పెంచడం ప్రారంభిస్తుంది. అడపాదడపా నడవడం వల్ల ప్రయోజనాలను తగ్గిస్తుంది. మీరు 30 నిమిషాలు బయట ఉండి, మధ్యలో మీ ఫోన్ చూసుకున్నారనుకుందాం, ఎవరితోనైనా మాట్లాడటానికి ఆగినారనుకుందాం లేదా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఎక్కువసేపు వేచి ఉన్నారనుకుందాం, అప్పుడు శరీరం చేసిన కృషి మళ్లీ మళ్లీ రీసెట్ అవుతుంది. ఫిట్‌నెస్ కోసం స్థిరమైన కదలిక చాలా అవసరం. మీరు ఆగకుండా కదిలినప్పుడు, మీ గుండె, ఊపిరితిత్తులు, కండరాలు ఒక లయలో పనిచేస్తాయి. ఈ స్థిరత్వం నిజమైన ప్రయోజనాలను అందిస్తుంది. మీ వేగం సరైనదని ఎలా అర్థం చేసుకోవాలి?: దీని గురించి పెద్దగా సాంకేతికంగా ఆలోచించాల్సిన అవసరం లేదు. ఒక సాధారణ నియమాన్ని గుర్తుంచుకోండి. మీరు 30 నిమిషాల్లో 2.5 కిలోమీటర్లు నడిస్తే, మీ వేగం సరైనది. ఈ వేగంతో, మీ శరీరం ఐదు నిమిషాల తర్వాత చురుగ్గా అనిపించడం ప్రారంభిస్తుంది. సరైన స్థలం, సరైన సమయాన్ని ఎంచుకోవడం ముఖ్యం. మీరు ప్రతి రెండు నిమిషాలకు ఆపవలసి వస్తే, మీరు వేగాన్ని కోల్పోతారు. కాబట్టి, నడవడానికి ప్రయత్నించండి. ఏదైనా పార్క్, లేదంటే, కాలనీలోని ప్రశాంతమైన వీధి లేదా పొడవైన కాలిబాటను ఎంచుకోండి. ట్రాఫిక్ తక్కువగా ఉన్న సమయాన్ని ఎంచుకోండి. ప్రతిరోజూ ఒకే సమయంలో నడవండి, ఉదాహరణకు ఉదయం లేదా సాయంత్రం. అది మీ దినచర్యలో భాగమైనప్పుడు, సాకులు తగ్గుతాయి. నడుస్తున్నప్పుడు మీ మొబైల్‌ను దూరంగా ఉంచండి. ప్రతి ఫోన్ నోటిఫికేషన్ కోసం వేచి ఉండటం వల్ల మీ వ్యాయామం పాడవుతుంది. అందువల్ల ఫోన్ ని సైలెంట్‌లో పెట్టండి. సమయం చూడటానికి మీ వాచ్ లేదా ఫిట్‌నెస్ బ్యాండ్‌ని చూడండి. మీ నడక తర్వాత కాల్స్ లేదా సందేశాలకు సమాధానం ఇవ్వండి. ఈ 30 నిమిషాలు మీ శరీరానికి, మనసుకు మాత్రమే ఉపయోగపడాలి. జిమ్ కంటే వాకింగ్ ఎందుకు మంచి ప్రత్యామ్నాయం అవుతుంది..? చురుకైన నడక గుండెను బలపరుస్తుంది. బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. క్రమం తప్పకుండా వేగంగా నడటం వల్ల కేలరీలు బర్న్ అవుతాయి. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒత్తిడి తగ్గుతుంది. అత్యుత్తమమైన విషయం ఏమిటంటే ఇది సులభం, ఉచితం, ఎక్కడైనా చేయవచ్చు.

# రోజూ గ్లాస్ ఆరెంజ్ జ్యూస్ తాగితే శరీరంలో జరిగే మార్పులు



ఆరెంజ్ జ్యూస్ తాగడం వల్ల మన ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తక్షణ శక్తిని అందించడంలో సూపర్‌గా పనిచేస్తుంది. అందుకే చాలా మంది ఈ జ్యూస్‌ను తాగేందుకు ఇష్టపడుతారు. నారింజ రసాన్ని తాగేందుకు చాలా మంది ఇష్టపడుతారు. ఎందుకంటే ఇది ఉప్పుగా, తీపిగా రుచికి చాలా అద్భుతంగా ఉంటుంది. అలాగే తక్షణ శక్తిని కూడా అందిస్తుంది. అయితే కొన్నాళ్లుగా చాలా మంది వెల్నెస్ ఔత్సాహికులు ఈ జ్యూస్‌ను పక్కపెట్టారు. ఎందుకంటే జ్యూస్‌లు అనేవి రిఫ్రెషింగ్‌గా ఉన్నప్పటికీ, మొత్తం పండ్లు అందించే ప్రయోజనాలను మాత్రం ఇవ్వలేవు. జ్యూస్ చేసే క్రమంలో మనం పండ్ల తొక్క, గుజ్జును తొలగించడం వల్ల వాటిలో ఉండే ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను కోల్పోతాము. అలా ఫైబర్ లేని జ్యూస్ తాగినప్పుడు రక్తంలో షుగర్ లెవెల్స్‌లో హెచ్చుతగ్గులు ఏర్పడవచ్చు. అలాగే ఇది ఆకలి పెరగడానికి కారణం కావచ్చు. నిజానికి, వాణిజ్యపరంగా లభించే అనేక పండ్ల రసాలలో రుచిని పెంచేందుకు అదనపు చక్కెరలు యాడ్ చేస్తారు. వీటి కారణంగా ఊబకాయం, టైప్ 2 డయాబెటిస్‌తో సహా వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఒక గ్లాసు నారింజ రసం తయారు చేయడానికి దాదాపు 2–5 నారింజ పండ్లు అవసరం పడుతుంది. దీని నుంచి ఎక్కువ కేలరీల కలిగిన జ్యూస్‌ను తీయవచ్చు. కానీ ఈ జ్యూస్‌లో మొత్తం పండులో ఉండే ఫైబర్, పోషకాలు మాత్రం ఉండవు. అయినప్పటికీ క్రమం తప్పకుండా నారింజ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటును తగ్గించడం, శరీరంలో మంటను తగ్గించడం, గుండె ఆరోగ్యాన్ని పెంచడం గుండె జబ్బులు, మధుమేహం, అనేక దీర్ఘకాలిక అనారోగ్యాలు చాలా వరకు ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా వస్తాయి. అయితే 100 శాతం ఆరెంజ్ జ్యూస్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు ఇంటర్‌లుకిన్–6 వంటి తక్కువ స్థాయి శోథ మార్కర్లతో సంబంధం కలిగి ఉండి.. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. అధిక కొలెస్ట్రాల్ లేదా ట్రైగ్లిజరైడ్స్ ఉన్న వ్యక్తులపై చేసిన ఒక ప్రయోగంలో 90 రోజుల పాటు ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం వల్ల యాంటీఆక్సిడెంట్ సామర్థ్యం పెరిగి, లిపిడ్ పెరాక్సిడేషన్ తగ్గింది. ఈ యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావాలు రక్త నాళాలను రక్షించడంలో సహాయపడతాయి. అలాగే హృదయ, జీవక్రియ వ్యాధుల దీర్ఘకాలిక ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

# సంతాన సామర్థ్యాన్ని పెంచే పండ్లు



ఉరుకులు పరుగులు ఆధునిక జీవితంలో చాలా మంది ఫెర్టిలిటీ సమస్య (సంతానలేమి)తో బాధపడుతున్నారు. చాలామంది పెళ్లైన కొన్నేకు కూడా పిల్లలు కలగకపోవడం.. లేదా ఇతర అనారోగ్య సమస్యలు.. లాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.. అయితే.. కొన్ని సహజ సిద్ధమైన పండ్లతో కూడా స్టామినాను పెంచుకోవచ్చని.. వంధత్వాన్ని దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఉరుకులు పరుగులు ఆధునిక జీవితంలో చాలా మంది ఫెర్టిలిటీ సమస్య (సంతానలేమి)తో బాధపడుతున్నారు. చాలామంది పెళ్లైన కొన్నేకు కూడా పిల్లలు కలగకపోవడం.. లేదా ఇతర అనారోగ్య సమస్యలు.. లాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.. ఫెర్టిలిటీ అంటే పిల్లలను కనే సహజ సామర్థ్యం.. సంతానలేమి (ఇన్ ఫెర్టిలిటీ) అంటే.. పెళ్లైన ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు గర్భనిరోధక సాధనాలు వాడకుండా క్రమబద్ధమైన శారీరక కలయిక ఉన్నపటికీ గర్భం దాల్చకపోవడం.. ఇది స్త్రీ లేదా పురుషులలో.. లేదా ఇద్దరిలో ఏదో ఒక లోపం ఉండవచ్చు.. వయస్సు, వంధత్వం, జీవనశైలి, ఆహారం, వైద్య పరిస్థితులు సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.. వంధత్వంతోపాటు.. పురుషులలో వీర్యకణాల లోపం, స్త్రీలలో అండాల ఉత్పత్తి లోపం వంటివి ప్రధాన కారణాలని చెబుతున్నారు. అయితే.. కొన్ని సహజ సిద్ధమైన పండ్లతో కూడా స్టామినాను పెంచుకోవచ్చని.. వంధత్వాన్ని దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లతో ఫెర్టిలిటీ సామర్థ్యం పెరుగుతుందని పేర్కొంటున్నారు. అవకాడో: ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఇ, ఫోలేట్‌తో నిండి ఉంటుంది.. ఇది అండాల నాణ్యతను, స్పెర్మ్ నాణ్యతను మెరుగు చేస్తుంది.బ్లూ బెర్రీస్: వీటిలోని ఆంథోసైనిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు.. ఫ్రీ రాడికల్స్ నుంచి గర్భాశయం, శుక్రకణాలను రక్షిస్తాయి.దానిమ్మ: విటమిన్ సీ, ఫోలేట్ వంటి పోషకాలతో టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచి, స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరుస్తుంది.నారింజ: విటమిన్ సీతో నిండి, శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది.. ఇంకా శక్తిని పెంచుతుంది.అరటిపండు: విటమిన్ :6 వల్ల హార్మోన్ల సమతుల్యాన్ని ఉంచి సంతాన ఆరోగ్యానికి సహాయపడుతుంది.కివీ: కివీలోని విటమిన్ సీ, ఈ.. శరీరంలో ఫెర్టిలిటీకి అవసరమైన పోషకాలను అందిస్తాయి..జామపండు: పోషకాలతో నిండి ఉన్న జామ.. అండాలు, స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. స్ట్రాబెర్రీస్: యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండి శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి ఫెర్టిలిటీని మెరుగుపరుస్తాయి.టమాటా: లైకోపీన్‌తో నిండి ఉంది.. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పని చేసి స్పెర్మ్ నాణ్యతకు మేలు చేస్తుంది. ఈ పండ్లు సంతాన సామర్థ్యాన్ని పెంచుతాయి.. అయితే.. ముఖ్యంగా ఆరోగ్యకరమైన ఆహారం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం, సరైన సమయంలో వైద్యులను సంప్రదించడం ద్వారా సంతానోత్పత్తిని కాపాడుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఏమైనా సమస్యలుంటే.. ఆరోగ్య నిపుణులను సంప్రదించి వారు చెప్పిన విధంగా చికిత్స పొందడం ఉత్తమం..

# ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆ ముగ్గురు



అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, చిరంజీవి వంటి దిగ్గజాలు కేవలం వెండితెరపైనే కాదు.. నిజ జీవితంలో కూడా తమ సింప్లిసిటీతో కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ వెనుక రహస్యం పరిశీలిస్తే.., రజనీకాంత్ హిమాలయాల యాత్రలు, మహావతార్ బాబాజీ బోధనలు వినేందుకు ఇష్టపడతారు. ఆయనకు షూటింగ్ లేకపోతే కేవలం సాధారణ పంచె, లుంగీలోనే కనిపిస్తారు. బిగ్ బి అమితాబ్ బచ్చన్ తన తండ్రి హరివంశ్ రాయ్ బచ్చన్ నుంచి సాహిత్యం, క్రమశిక్షణ అవవరుచుకున్నారు. ఈ వయసులో కూడా ఆయన సెట్స్‌లో అందరికంటే ముందు ఉండి అందరినీ గౌరవిస్తారు. అంతేకాదు యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా ఈ వయసులోను నటిస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి మొదటి నుంచి హనుమంతుడి భక్తుడు. సామాన్య కుటుంబం నుండి గ్లామర్ ప్రపంచంలోకి వచ్చి మెగాస్టార్‌గా ఎదిగేందుకు ఎంతో శ్రమించారు. ఒదిగి ఉండే స్వభావం ఆయన ప్రత్యేకత. పై ముగ్గురూ కొత్త వారితో కూడా ఎంతో ఆప్యాయంగా మాట్లాడే నైజం ఉన్నవారు. లగ్జరీ కంటే సాధారణ ఆధ్యాత్మిక జీవితం గడిపేందుకు ఎప్పుడూ ఆసక్తిగా ఉంటారు.

**అహంకారం వీడితేనే అసలైన సుఖం**

నిజానికి ఏ మనిషి అయినా అహంకారం వీడితేనే సుఖం. ఎంత సింపుల్‌గా జీవిస్తే అంత మేలు! అనేది అక్షర సత్యం. ఈ స్టార్లందరూ తమలోని -అహాన్ని- పక్కన పెట్టారు కాబట్టే వేల కోట్ల ఆస్తి ఉన్నా సామాన్యుడిలా జీవించేందుకు వెనకాడరు. ఆధ్యాత్మికత అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు.. ఎదుటి మనిషిని గౌరవించడం తన మూలాలను మర్చిపోకపోవడం అని వీరు నిరూపిస్తున్నారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ గురించి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అరవింద్ స్వామి చెప్పిన ఈ సంఘటన ఎంతో ఆశ్చర్యం కలిగించింది. తళపతి (1991) షూటింగ్ సమయంలో సెట్లో ఒక బెడ్ పై అరవింద్ స్వామి ఆదమరిచి నిద్ర పోయారు. అయితే అది రజనీకి కేటాయించిన బెడ్ అనే విషయం అతడికి తెలియదట. అయితే ఆ సమయంలో అక్కడికి వచ్చిన రజనీకాంత్ ఆ దృశ్యం చూసారు. అయితే అతడిని నిద్రలేపి డిస్టర్బ్ చేయలేదు. ఎవరో కొత్త కుర్రాడు.. పాపం అలసిపోయి నిదురపోతున్నాడు.. అని తను చాప తీసుకుని నేలపైనే నిదురించారట. అయితే కాసేపటికి నిదుర లేచి చూశాక అరవింద స్వామి షాక్ అయ్యారట. ఈ విషయాన్ని ఇప్పుడు అతడు గుర్తుచేసుకున్నారు.

## మాళవిక మోహనన్ జాయ్ఫుల్ గ్లో: గుడ్ హెయిర్ డే వైబ్స్



## సిట్రస్ & రోజెస్ రిట్రీట్: మిషా నారంగ్ ట్రాంక్విల్ మూమెంట్



## హిట్ మెషీన్ ఫోన్ చేస్తే గూగుల్ చేసిందంట!



వరుస బ్లాక్ బస్టర్ హిట్‌లతో టాలీవుడ్‌లో దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకుంటున్నారు అనిల్ రావిపూడి. సక్సెస్‌కు మారుపేరుగా నిలిచిన ఆయన ఇప్పుడు టాలీవుడ్‌లో హిట్‌మెషీన్. టాప్ స్టార్లతో చెప్పి మరీ బ్లాక్ బస్టర్ హిట్‌లు అందించి సరికొత్త రికార్డుని సొంతం చేసుకున్నారు. గత ఏడాది విక్టరీ వెంకటేష్‌తో -సంక్రాంతికి వస్తున్నాం- అంటూ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల్ని అలరించడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించారు. గత ఏడాది సంక్రాంతి బరిలో నిలిచిన ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా ఊహించని విధంగా రూ.300 కోట్ల పైచిలుకు వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురి చేసింది. ఇక ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన -మన శంకరవరప్రసాద్‌గారు- కూడా అదే మ్యాజిక్‌ని రిపీట్ చేసి మెగాస్టార్‌కు బ్లాక్ బస్టర్ హిట్‌ని అందించింది. వింటేజ్ చిరుని పరిచయం చేసిన తీరు, ఫ్యామిలీ ఎమోషన్స్, అంతే మోతాదులో కామెడీని పండించిన తీరుకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు.. చిరు సినిమాకు బాక్సాఫీస్ వద్ద బ్రహ్మరథం పట్టారు. దీంతో ఈ సినిమా సంక్రాంతి విన్నర్‌గా నిలవడమే కాకుండా 2026 ప్రారంభంలో అత్యధిక వసూళ్లని రాబట్టిన తొలి ప్రాంతీయ చిత్రంగా రికార్డు సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే హిట్ మెషీన్ అనిల్ రావిపూడి ఫోన్ చేస్తే గూగుల్ చేసిందంట హీరోయిన్ ఐశ్వర్య రాజేష్. డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన -సంక్రాంతకి వస్తున్నాం- సినిమాతో భాగ్యంగా తనదైన మార్కు నటనతో గోదావరి యాసతో ఆకట్టుకుని సినిమా విజయంలో తనదైన పాత్ర పోషించింది ఐశ్వర్య రాజేష్. అయితే తనకు ఈ సినిమా చేసే వరకు అనిల్ రావిపూడి ఎవరో తెలియదని చెప్పి షాక్ ఇచ్చింది. ఓ పోడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ ఐశ్వర్యా రాజేష్ చేసిన వ్యాఖ్యాలు ఇప్పుడు నెట్టింట ట్రెండ్ అవుతూ అందరిని షాక్‌కు గురి చేస్తున్నాయి. -సుడల్- సిరీస్‌లో నటిస్తున్న సమయంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి నుంచి తనకు కాల్ వచ్చిందట. -అమ్మా నేను అనిల్ రావిపూడిని డైరెక్టర్‌ని మాట్లాడుతున్నాను- అని చెప్పగానే తను ఎవరన్నది అంత వరకు తనకు తెలియకపోవడంతో అనిల్ గురించి గూగుల్ చేసిందట. తన గురించి తెలుసుకున్నాక చెప్పండి సార్ అని అడగడంతో -ఆడిషన్‌కి వస్తావా- అని అనిల్ అడిగాడట. -ఆయన ఆడిషన్ అనగనే నాకు ఒక్క నిమిషం ఏమీ అర్థం కాలేదు. ఆడిషన్ ఇవ్వడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ తెలుగు సినిమాలో ఆడిషన్ అనే సరికి కొంత కంగారు పడ్డాను. హిందీ, ఇంగ్లీష్ సినిమాలకు ఎంత పెద్ద ఆర్టిస్ట్ అయినా ఆడిషన్ ఇవ్వాల్సిందే. కానీ తెలుగు సినిమాకు ఆడిషన్ అనగానే షాక్ అయ్యాను. చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. వెంటనే ఆయనకు ఓకే చెప్పి ఆడిషన్ కోసం హైదరాబాద్ వచ్చేసి ఆయనని కలిశాను. లుక్ టెస్ట్‌తో పాటు నాతో రెండు, మూడు డైలాగ్‌లు చెప్పించారు. స్టోరీ చెప్పిన తరువాత అనిల్ గారు ఇది నేను చేయలేను. అసలు నేను చేసిన సినిమాలు మీరు చూశారా? అన్ని సాడ్‌గా ఉండే క్యారెక్టర్లే అన్నాను. దానికి ఆయన నువ్వు చేయగలవు..నువ్వు చెయ్ ఐషూ నేను పక్కనుండి చేయిస్తా అని నాతో చేయించారు..అది ఓ మ్యాజిక్‌లా జరిగి అది నాకు తెలుగులో బిగ్ బ్రేక్ ఇచ్చింది- అంటూ చెప్పుకొచ్చింది ఐశ్వర్యా రాజేష్.